

నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

బుధవారం 06, ఆగస్టు 2025 పేజీలు - 8


# కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాలను దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతా

- ఇప్పటికే మొదలుపెట్టిన అభివృద్ధి పనులు గడువులోగా పూర్తి చేయాలని ఆదేశాలు
- రెండు నియోజకవర్గాలలో మోడల్ బస్ స్టేషన్లకు ఆగస్టు 15న శంకుస్థాపన
- లిఫ్ట్ ఇరిగేషన్ల ఏర్పాటుకు కావలసిన భూసేకరణకు రైతులు సహకరించాలి
- యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలలకు రోడ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి
- మొత్తంకు 244 కోట్లతో 45,736 ఎకరాలకు నీరు అందించే లిఫ్ట్ ఇరిగేషన్ పథకం
- పులిచింతల విద్యుత్తు వాటర్ నుండి కోదాడ, చిలుకూరు, మేళ్లచెరువు, చింతలపాలెం మండలాలకు లిఫ్ట్
- భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి
- లిఫ్టుల నిర్మాణంలో రైతులు భాగస్వాములు కావాలి
- ఆక్రమణకు గురైన చెరువుల ఎఫ్‌టిఎల్ గుర్తించాలి
- కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాలలో అభివృద్ధి పనులపై సమీక్ష
- పాల్గొన్న ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్, పలుకు అధికారులు






వివరాలు 3లో


## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

రాజపేట, మేజర్‌న్యూస్ : రాజపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపితోపాటు ప్రసవాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బంది హాజరు రిజిస్టర్ తనిఖీ చేశారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. వైద్యం కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులతో మాట్లాడి ఆరోగ్య కేంద్రంలో అందుతున్న సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాలను శుభ్రపర చాలని ఎంపీడీవోకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శాంతి నిర్మల, ఎంపీడీవో నాగవేణి, మండలం వైద్యాధికారి ప్రవీణ్ కుమార్, వైద్య సిబ్బంది ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



## ఎమ్మార్పీ కాలువల ద్వారా వారబందీ పద్ధతిలో సాగునీరు

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ జిల్లా బ్యూరో**

ఏఎమ్‌ఆర్‌పి కాలువల ద్వారా నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం వారబంది పద్ధతిలో సాగునీటిని ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టం చేశారు. ఇందుకుగాను తగు చర్యలు తీసుకోవాలని ఆమె ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఏ ఎంఆర్పి కాలువల ద్వారా సాగునీరు అందించే విషయమై మంగళవారం ఆమె తన క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఏఎంఆర్‌పి కాలువలకు సాగునీరందించే నాలుగు మోటర్లకు గాను ఒక మోటారు రిపేరీలో ఉండటం, మూడవ మోటారు ట్రిప్ కావడం వల్ల పూర్తి స్థాయిలో నీరు రావడం లేదని, ముఖ్యంగా ఉదయ సముద్రం నుండి 100 క్యూసెక్కుల నీరు తక్కువగా వస్తున్నదని తెలిపారు. అయితే మోటారు మరమ్మతుకు ఒక రోజు సమయం పట్టే అవకాశం ఉన్నందున సాగు నీటి సమస్య ఉత్పన్నం కాకుండా ఉదయ సముద్రం నుండి 50 క్యూసెక్కుల నీటిని కుషన్ పెంచి విడుదల చేయడం జరుగుతున్నదని, అదనంగా ఒకరోజు ఇలాగే కొనసాగించాలని చెప్పారు. ప్రస్తుతం ఆయకట్టుకు మాత్రమే సాగునీటిని అందించడం జరుగుతుందని, ప్రస్తుత పరిస్థితులలో చెరువులకు ఎట్టి పరిస్థితుల్లో నీరు ఇవ్వలేమని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా నిర్దేశించిన నాలుగు నెలల సమయం వరకు ఎట్టి పరిస్థితులలో చెరువులను నింపడం జరగదని కలెక్టర్ తెలిపారు. నాలుగు మోటర్లు పూర్తిస్థాయిలో పనిచేసి అనుకున్న మేర సాగునీరు వచ్చిన సమయంలో చెరువులను నింపడం జరుగుతుందని స్పష్టం చేశారు. నాలుగో మోటారు మరమ్మతు తర్వాత బుధవారం నుండి పనిచేస్తుందని, అప్పుడు పూర్తిస్థాయిలో సాగునీటిని అందించడం జరుగుతుందని తెలిపారు. నాలుగు మోటర్లు పూర్తిస్థాయిలో పనిచేసిన తర్వాత ముందే నిర్దేశించిన ప్రకారం ఆయా డిస్ట్రిబ్యూటరీల ద్వారా నిరంతరం సాగు నీటిని ఎలాంటి

సూర్య



# సర్వాయి పాపన్నగౌడ్ జయంతి ఉత్సవాలు జయప్రదం చేయాలి



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : ఈ నెల 10వ తేదీన హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జైగౌడ జాతీయ కమిటీ అధ్యక్షులు వట్టికూటి రామారావు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 375వజయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని జైగౌడ జిల్లా నాయకులు కేశగాని నాగేశ్వరరావుగౌడ్, సోమగాని నరసింహ గౌడ్‌లు గౌడ సంఘం నాయకులకు పిలుపు నిచ్చారు. మంగళవారం స్థానిక కంఠ మహే శ్వరస్వామి దేవాలయం నందు గౌడ సంఘం నాయకులతో కలిసి వారు పాపన్నగౌడ్ మహారాజ్ జయంతి ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం సిఐ కార్యాలయం నందు సిఐ చరమందరాజుతో కలిసి జయంతి ఉత్సవాల ఆహ్వానపత్రికను అందచేశారు. కార్యక్రమంలో పాలకూరి బాబు, నారగోని శంకర్, వల్లపుదాసు కృష్ణ, బెల్లంకొండ చిరంజీవి,సోమగాని రామన్న, రామకృష్ణ, పండ్ల హుస్సేన్, నాగరాజు, కాసాని నాగరాజు, నారగోని రఘుగౌడ్‌లు పాల్గొన్నారు.

# జీవన ఎరువుల వాడకం వలన కలిగే లాభాల పై రైతులకు అవగాహన



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : మున్సిపాలిటీ పరిధిలోని నర్సయ్యగూడెం గ్రామంలో వరి పంటలో జీవన ఎరువుల వాడకం వలన కలిగే లాభాలపై వ్యవసాయ విద్యార్థులు రైతులకు మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి జీవన ఎరువులపై దృష్టి సారించాలన్నారు.రూరల్ డెవలప్‌మెంట్ ఎక్స్‌పీరియన్స్ ప్రోగ్రాం ద్వారా అగ్రికల్చర్ శిక్షణకు వచ్చిన సాంస్కృతిక యూనివర్సిటి విద్యార్థులు తమ విద్యా పరిజ్ఞానంతో రైతులు జీవన ఎరువుల వాడకం గురించి వివరించడం జరిగింది. కార్యక్రమంలో కేదార్‌నాథ్, సంజయ్, ప్రణీత్ కుమార్, మనోజ్, విష్ణు, అరుణ్‌కుమార్, మండల వ్యవసాయశాఖ సహాయ అధికారి అన్వేష్, రైతులు కుంటిగొర్ల నారాయణ, మన్నెం వెంకన్న, పేరం గంగరాజు, వంశీ పాల్గొన్నారు.

# బదిలీ పై వెళ్తున్న పోలీస్ సిబ్బందికి ఘన సన్మానం



బీబీనగర్,మేజర్,న్యూస్: బీబీనగర్ మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ల్లో గత కొన్ని సంవత్సరాలుగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్,కానిస్టేబుల్స్ రాము గౌడ్,రమేష్ లను ఇన్స్పెక్టర్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో పోలీస్ సిబ్బంది శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా పోలీస్ స్టేషన్‌ల్లో విధులు నిర్వహించి అందరి మన్ననలు పొంది బదిలీపై వెళ్తున్న వారందరూ ఆయురారోగ్యాలతో అందరి మన్ననలు పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై రమేష్,ఆమర్ సింగ్,పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# మైలాపురం గ్రామంలో మృగాళ్ల మారిన ఊర కుక్కలు



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండలం మైలాపురం గ్రామంలో సింగం సత్తయ్య యాదవ్ రైతు తన మేకల దొడ్డిలో మేకల్ని ఉంచగా ఎవరు లేనిది చూసి గ్రామాలలో విచ్చలవిడిగా తిరిగే ఊర కుక్కలు దగ్గర దగ్గర 40,000 ఖరీదు చేసే మేకలని కరచి చంపాయి. సత్తయ్య కుటుంబం చాలా బాధపడుతూ కన్నీరు మున్నీరవుతున్నారు ప్రభుత్వం ఎలాగైనా ఈ యొక్క సత్తయ్యకి జరిగిన నష్టాన్ని పరిహారంగా ఆదుకోవాలని కోరుతున్నారు మైలాపురం గ్రామంలో విచ్చలవిడిగా కుక్కలు ఉండడంతో గ్రామ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. గ్రామంలో ఇంతకుముందు కూడా చిన్న పిల్లల్ని ముసలివారిని ఈ ఊర కుక్కలు కరిచి చాలా గాయాలు పాలు చేశాయి. అధికారులు వెంటనే స్పందించి ఈ కుక్కల బెడద నుండి గ్రామ ప్రజలను గొర్రెలని మేకలని కాపాడాలని కోరుతున్నారు.

# విద్యార్థులకు స్కూలు బూట్లు పంపిణీ

హాలియా, మేజర్‌న్యూస్ : నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియా మండల పరిధిలోని కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా విద్యార్థులకు బుసిరెడ్డి ఫౌండేషన్ ద్వారా ఉచితంగా బూట్లు పంపిణీ చేయడం జరిగినది, ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలనే లక్ష్యంతో సేవా కార్యక్రమం చేపట్టినట్లు బుసిరెడ్డి ఫౌండేషన్ ప్రతినిధి కొంపల్లి మాజీ సర్పంచ్ దిలీప్ రెడ్డి తెలిపారు, విద్యార్థుల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎం దాస వెంకన్న, సీనియర్ ఉపాధ్యాయులు సైదులు, ప్రశాంత్, ఎంపీపీ ఎస్ కొత్తపల్లి ఉపాధ్యాయులు దివ్యలక్ష్మి, సరిత,సత్యనారాయణ రెడ్డి, కృష్ణవేణి పాల్గొన్నారు.



మిర్యాలగూడ ఎస్డీపీవో కె.రాజశేఖర్ రాజు, లోకాయుక్త న్యాయమూర్తి ఏ.రాజశేఖర్ రెడ్డిని నిడమనూరు కోర్టు వద్ద మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది.

# నేర నియంత్రణకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్

**- అనుమానిత వ్యక్తుల సమాచారం సమీప పోలీస్ స్టేషన్‌కు అందించాలి**

**- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

**- సరియైన పత్రాలు లేని 120 మోటర్ సైకిల్స్, పది ఆటోలు, 15 ఆవు దూడలు సీజ్**

*నల్గొండ జిల్లా బ్యూరో*

నకిరేకల్ పట్టణ పరిధిలో మంగళవారం తెల్లవారు జామున నల్లగొండ డీఎస్పీ ఆధ్వర్యంలో 5 మంది సీఐలు 20 యస్.ఐలు, సిబ్బంది 50 మందితో మొత్తం





కలిపి 300 మంది పోలీస్ సిబ్బందితో దాదాపు 350 ఇళ్లల్లో సోదాలు నిర్వహించగా సరియైన పత్రాలు లేని మొత్తం 130 వాహనాలు పట్టుబడగా, వీటిలో 120 ద్విచక్ర వాహనాలు,10 త్రీ చక్ర వాహనాలు,08 మంది అనుమానితులను గుర్తించడం జరిగిందని,ఇందులో ఒక ఆస్తి సంబంధిత నేరస్తున్నీ అదుపులో తీసుకోవడం జరిగిందనీ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. అలాగే ఇతర దేశాలు నేపాల్ నుంచి వచ్చిన ముగ్గురిని అదుపులోకి తీసుకోవడం జరిగింది వీరిని ఆధారాలను చెక్ చేయడం జరుగుతుందని తెలిపారు.ఒక షెడ్ లో అక్రమంగా ఉంచిన 15 ఆవు దూడలు పట్టుబడి చేయడం జరిగిందనీ వీటిని చట్టప్రకారం గోశాల కు తరలించడం జరుగుతుందని అన్నారు. అలాగే 18 మంది గంజా సేవించినట్లుగా అనుమానితులను అదుపులోకి తీసుకొని వీరందరికీ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా నల్గొండ డి.ఎస్.పి కె. శివరాంరెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా ముందస్తు నేర నియంత్రణ చర్యల్లో భాగంగా కమ్యూనిటి కాంటాక్టు లాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని దీనిలో భాగంగా నకిరేకల్ పట్టణంలో కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. కాలనీల్లో, ఇంటి ప్రదేశాల్లో అనుమానితంగా ఎవరైనా కనబడితే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని కోరారు. కొత్తగా ఇండ్లకు కిరాయిలకు వచ్చే వారి పూర్తి వివరాలు తెలుసుకున్నాకే ఆద్దెలకు ఇవ్వాలని సూచించారు. నేరరహిత పట్టణంగా తీర్చి దిద్దడంతోపాటు ప్రజలకు శాంతిభద్రతలు కల్పించాలని గంజాయి తదితర మాదకద్రవాలను నిలువరించడం కోసం కృషీ చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో గంజాయిని ఆరికట్టడం కోసం మూడు దశల్లో కార్యాక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఎక్కడైన గంజాయి సేవిస్తున్నట్లు, విక్రయించినట్లు, కానీ రవాణా చేస్తున్నట్లు కానీ తెలిస్తే డయల్ 100 లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు. తప్పుడు డాక్యుమెం ట్లతో ఉన్నవారిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.జిల్లాలో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా, నేర నియంత్రణకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐలు రాఘవరావు, ఆదిరెడ్డి, కొండల్ రెడ్డి, కరుణాకర్, మహాలక్ష్మయ్య, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# లక్ష్యం

నాంపల్లి, మేజర్‌న్యూస్ : పడుకున్నవాడు లేచి తిరిగి మళ్లీ పడుకోవడమే జీవితమని కొందరంటున్నారు. 'కలకానిది విలువైనది జీవితం' అన్నాడు.. శ్రీశ్రీ. జీవితం ప్రవాహం, జీవితం నది, జీవితం స్రవంతి. ప్రవాహం నిరంతరం కదులుతుంటుంది. కదలికలేని ప్రవాహం లేదు. నది నిరంతరం చలనంతో ఉంటుంది. అయినా చలించినట్టు కనబడదు. నిరంతరం కదులుతూ కదిలినట్టు కనిపించనిదే జీవితం అంటాడు దాశరథి రంగాచార్య. నది ప్రవాహం జీవనవేగాన్ని సంకేతిస్తున్నది. నీటి పరుగు చైతన్యాన్ని సూచిస్తున్నది. జీవిత ప్రవాహం ప్రచండ వేగంతో వెళ్లిపోతూ ఉంది. అందులో ఎవరెవరి సంస్కారాన్ని బట్టి వాళ్లు తమ సుఖం కోసం కొట్లాడుకుంటున్నారు అంటాడు అసమర్థుని జీవయాత్రలో గోపీచంద్. అసలు మనం సక్రమంగా జీవించలేకపోతున్నాం... జీవితంలో అనేకనేక అవకాశాలు మన ముందు కొస్తుంటాయి. అన్నీ ముఖ్యమనిపించినా ఎదురైన ప్రతి అవకాశం అందిపుచ్చుకోలేము. అందుకే జీవితానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికున్న అవకాశాలను పరిశీలించుకుని ముందుకు పోవాల్సి ఉంటుంది. నీటి ప్రవాహాన్ని ఆదర్శంగా తీసుకోవాలి. ప్రవాహానికి అడ్డువస్తే నీళ్లు అక్కడే ఆగిపోవు. కొత్తదారి వెతుక్కొని కొండల్లో జలపాతాలుగా రాళ్ల మధ్య పాయలుగా, ఇసుకమేటల్లో ఏర్లుగా ప్రయాణాన్ని సాగిస్తాయి. విద్యార్థి అయితే తాను ఏ వృాఎత్తిలో స్థిరపడదలచుకున్నాడో లక్ష్యాన్ని నిర్ణయించుకోవాలి. అందుకనుగుణమైన కోర్సునే ఎంచుకోవాలి. ఊహల్లో విహరించకుండా వ్యూహంతో చదివితే లక్ష్యం సిద్ధిస్తుంది. ఎక్కడో మారుమూల ప్రాంతంలో పేదరికంతో పోరాడుతూ... గోపాలకృాఎష్ణ ఐఏఎస్ లక్ష్యంగా నిర్దేశించుకుని విజయం సాధించిన అనుభవం.

### కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాలను

# దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతా

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాలను దేశంలోనే ఆదర్శంగా అభివృద్ధి చేయనున్నట్లు భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. రెండు నియోజకవర్గాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల పై మంగళవారం హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్‌తో పాటు పలు శాఖల అధికారులతో కలిసి మంత్రి సమీక్ష నిర్వహించారు. రెండు నియోజకవర్గాల్లో ఇప్పటికే మొదలైన అభివృద్ధి పనులను వేగవంతం చేసి గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతను లోపిస్తే అధికారులు, గుత్తేదారు లు బాధ్యత వహించవలసి వస్తుందని హెచ్చరించారు. రెండు నియోజకవర్గాలలో చేపట్టిన మోడల్ బస్టాండ్‌ల నిర్మాణానికి ఆగస్టు 15న శంకుస్థాపన చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలలో నాణ్యత విషయంలో రాజీ పడే ప్రశ్న లేదు అని, నిర్దేశించిన సమయంలో లిఫ్ట్ ఇరిగేషన్లు పూర్తి చేయాలి అన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్‌ల భూసేకరణకు రైతులు సహకరించాలి అని, లిఫ్టుల నిర్వహణలో రైతులు భాగస్వాములు కావాలి అని కోరారు. అవసరమైన చోట రైతులు సూచిస్తే లష్కర్లను నియమిస్తామన్నారు. చెరువులలో ఆక్రమణలు తొలగించి ఎఫ్‌టిఎల్ వరకు హద్దులు నిర్ణయించాలని అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వం లిఫ్ట్ ఇరిగేషన్లను నిర్లక్ష్యం చేసింది అని విమర్శించారు. రెండు నియోజక వర్గాలలో పాత లిఫ్టుల,కాలువలు నిర్మాణం చేపట్టాలని అధికారులను కోరారు. లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల భూసేకరణ ఎప్పటికప్పుడు పూర్తి చేస్తున్నాం అని మంత్రి అడిగిన ప్రశ్నకు జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్ తెలిపారు. కోదాడ,హుజూర్ నగర్ 2 నియోజక వర్గాలలో ఆర్ అండ్‌బి రోడ్లు, బ్రిడ్జిలు, కమ్యూనిటీ హాల్స్, గెస్ట్ హౌసు పనులపై మంత్రి సమీక్షించారు. రెడ్లకుంట లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 4460 ఎకరాలకు 47.64 కోట్ల రూపాయలతో పాలేరు వాగు పై నిర్మించటం జరుగుతుందని తెలిపారు.రాజీవ్ శాంతి నగర్ లిఫ్ట్ ఇరిగేషన్ ని 54.03 కోట్ల రూపాయలతో 5000 ఎకరాలకి పాలేరు వాగు ద్వారా అందించటం జరుగుతుందని తెలిపారు. 9 లిఫ్ట్ ఇరి గేషన్ ద్వారామునగాల, నడిగూడెం మండలాలకి చెందిన 3500 ఎకరాలకి 8.45 కోట్లతో నిర్మించటం జరుగుతుందని అన్నారు.మోతే లిఫ్ట్ ఇరిగేషన్ ని 244 కోట్ల రూపాయలతో 45,736 ఎకరాలకి 4.5 టి ఎం సి ల నీరు సరఫరా సామర్థ్యంతో నిర్మించినట్లు తెలిపారు. పులి చింతల ద్వారా విద్యుత్ తయారీ చేసిన నీటి నీ రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా మేళ్లచెర్వు, కోదాడ, చిలుకూరు, చింతలపాలెం మండలాలకి చెందిన 14,100 ఎకరాలకు 320 కోట్లతో నిర్మించటం జరుగుతుందని తెలిపారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు సాగులోకి తెచ్చేందుకు స్మాల్, మీడియం లిఫ్ట్ ఇరిగేషన్‌లు నిర్మిస్తున్నామని రైతుల నుండి సేకరించిన భూములకి నష్ట పరిహారం ఇస్తామని, పైపులు భూమి లోపటి నుంచి వేసి పైన సాగు చేసుకోవచ్చు అని భూ సేకరణ విషయంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు రైతులను ఒప్పించాలని ఆదేశించారు. ప్రయాణికులకి మెరుగైన సౌకర్యాలు అందిస్తూ,పార్కింగ్, కాంటీన్, ఏ సి వెయిటింగ్ హాల్, పిడింగ్ రూమ్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజి ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులకి ఆదేశించారు. మోతే మండలం సిరికొండ కి, కాపుగల్లు, యర్రవరం బస్సు ఏర్పాటు చేయాలని కాలేజీ విద్యార్థులు, బస్సులు లేక ఇబ్బంది పడుతున్నారని పలురు మంత్రి దృష్టికి తీసుకురాగా మంత్రి కోదాడ డిపోకి ఎక్కువ బస్ లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కోదాడ నియోజకవర్గం లో 228.40 కోట్లతో 14 రోడ్ల పనులు 272 కిమిలు నిర్మిస్తున్నామని, 8 కోట్లతో మునగాల కొక్కిరేని బ్రిడ్జి నిర్మిస్తున్నామని, అనంతగిరిలో 43 కోట్లతో 3 బిల్డింగ్స్ నిర్మిస్తున్నామని, డిఎంఎఫ్‌టి 6 పనులును 12.97 కోట్లతో నిర్మిస్తున్నామని, కమ్యూనిటీ హాల్స్ నిర్మిస్తున్నామని మంత్రి ఉత్తమ్ అడిగిన ప్రశ్నకు ఎస్‌ఈ సీతారామయ్య వివరించారు. కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని సాలర్జాంగ్ పేటలో ఈద్గా, కమ్యూనిటీ హాల్ త్వరగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ రెడ్డి మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, పిసిసి మెంబర్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతమ్మ, తోపాటు నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీ కాలువల ద్వారా వారబందీ పద్ధతిలో సాగునీరు

(మొదటిపేజీ తరువాయి)

అవరోధం లేకుండా ఒక ప్రణాళిక ప్రకారం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. కాగా ఏఎంఆర్‌పిహెచ్ ఎల్‌సి, ఎల్‌ఎల్‌సిల ద్వారా సాగు నీరు అందించేందుకు షెడ్యూల్ రూపొందించడం జరిగిందని, గత నెల 28 నుండి నవంబర్ 24 వరకు కాలువల ద్వారా సాగునీటిని ఇచ్చేలా షెడ్యూల్ రూపొందించినట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు నెహ్రూ నాయక్, ప్రభు కళ్యాణ్, డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ ఆంజనేయస్వామి తదితరులు ఉన్నారు.

### ఎంపీ యూపీఎస్ కొండాపురంలో

# ఉచిత టై, బెల్టు బ్యాచ్ షూస్ పంపిణీ



చండూర్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని కొండాపురం గ్రామంలో ఎంపీ యుపిఎస్ ప్రధానోపాధ్యాయులు భూతం ముత్యాలు ప్రత్యేక చొరవ తీసుకొని గ్రామ దాతలను సంప్రదించగా యుపిఎస్ ఒకటి నుండి ఏడు తరగతుల మరియు పిఎస్ ఒకటి నుండి ఐదు తరగతుల విద్యార్థిని విద్యార్థులకు కొండాపురం గ్రామానికి చెందిన దాత మాజీ ఉపసర్పంచ్ గిరి కరుణాకర్ ముందుకు వచ్చి విద్యార్థులకు టై బెల్టు ఐడెంటి కార్డు, షూస్ ఉచితముగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి వి.సుధాకర్ రెడ్డి పాల్గొని విద్య ఆవశ్యకతను తెలియజేస్తూ ఉదారంగా పంపిణీ చేస్తున్న దాత గిరి కరుణాకర్ అభినందించారు విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేయడంలో సహకరించిన గిరి లింగస్వామి విద్యార్థులు కూడా అభినందించారు. కార్యక్రమంలో యుపిఎస్ పాఠశాల ఉపాధ్యాయులు ఏ.భద్రయ్య, వి.భగవంతు రెడ్డి, జే.పావని, డి.అరుణ, ఎంపీపీ ఎస్.ప్రధానోపాధ్యాయులు డి.ముఖేష్ ఉపాధ్యాయులు వెంకటేశ్వర్ పాల్గొన్నారు.

### శ్రీ సత్య సాయి సేవ ట్రస్టు ఆధ్వర్యంలో

# ఉచిత పశు వైద్య శిబిరం



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలో ధూపహాడ్ గ్రామంలో శ్రీ సత్య సాయి బాబా వారి శతవర్ష జన్మదిన వేడుకలలో భాగంగా ఉచిత పశు వైద్య శిబిరాలు జిల్లాలో వివిధ మండలాలలోతో పాటు వివిధ గ్రామాలలో ఏర్పాటు చేయడం జరుగుతుంది. మంగళవారం శ్రీ సత్య సాయి సేవ ట్రస్ట్ వారి సహకారంతో పశు సంవర్ధక శాఖ సూర్యాపేట వారు దూపహాడ్ గ్రామంలో మెగా పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఇట్టి శిబిరంను సూర్యాపేట జిల్లా పశు వైద్య అధికారి, పశుసంవర్ధక శాఖ అధికారి డా. డి.శ్రీనివాసరావు శంకర్ ప్రారంభించినారు. ఈ సందర్భంగా జిల్లా పశు వైద్యాధికారి డి.శ్రీనివాసరావు మాట్లాడుతూ శ్రీ సాయి బాబా ట్రస్ట్ వారు ప్రజలకు సేవాభావముతో ప్రతి గ్రామములో పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం చాలా ఆనందదాయకమని ఇట్టి అవకాశాన్ని పశువులు కలిగిన రైతు సోదరులు ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు వంకాయలపాటి సుబ్బారావు, లక్ష్మారెడ్డి, రాజేష్, ఆ సంస్థ సభ్యులు, పెన్‌పహాడ్ మండల పశు వైద్యధికారి డా. అనంతుల వెంకన్న, అనంతారం పశు వైద్యధికారి డా.ఎర్రంశెట్టి కిరణ్ కుమార్, గడ్డిపల్లి, పొనుగోడు పశు వైద్యాధికారులు డా. జయసుధ, డా. శ్రీకాంత్, సిబ్బంది గోపాల మిత్రలు సైదులు, అలీ, నగేష్, వెంకన్న పాల్గొన్నారు, దుపహాడ్ గ్రామంలో మంగళవారం ఉచిత పశు వైద్య శిబిరంలో 55 గేదలకు, 10 పశువులను వైద్య పరీక్షలు చేయడం జరిగిందన్నారు. 20కేజీల ఖనిజా లవణం, 20లీటర్లు కాల్షియమ్ ను పాడి రైతులకు పంపిణి చేయటం జరిగిందని తెలిపారు.

# సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

### – సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : ఈ నెల 19వ తేదీ నుండి 22వ తేదీ వరకు మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలం షాపూర్‌లో జరిగే సిపిఐ రాష్ట్ర తెలంగాణ రాష్ట్ర నాల్గవ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన నియోజకవర్గస్థాయి సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు, కౌన్సిల్ సభ్యులు, మండల కార్యదర్శులు, ప్రజా సంఘాల జిల్లా స్థాయి అధ్యక్ష, కార్యదర్శుల సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హజరై మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలతో ప్రజావ్యతిరేక విధానాలు అమలుచేస్తూ రైతుల హక్కులను కాలరాసే విధంగా తెచ్చిన మూడు నల్ల వ్యవసాయ చట్టాలను, కార్మికుల హక్కులను కాలరాసే నాలుగు కార్మిక కోడ్‌లను,విద్యా కార్పోరేటీకరణ చేసే కుట్రలో భాగంగా నూతన విద్య చట్టాన్ని, విద్యుత్, టెలిఫోన్ చట్టాలు తేవడంతో పాటు ప్రభుత్వం ఆయా రంగాలను నిర్వీర్యం చేస్తూ కాంట్రాక్టు అమలు విధానాన్ని అమలు చేయడంలో దేశంలో నిరుద్యోగులను పెంచుతున్నారని విమర్శించారు. ప్రజాపంపిణీ వ్యవస్థ రుద్ద చేసి ప్రజారవాణా రద్దు లాంటి అనేక ప్రజావ్యతిరేక విధానాలపై కమ్యూనిస్టు పార్టీ రాజీలేని పోరాటం కొనసాగిస్తుందని ఆయన పునరు ద్ఘాటించారు.భారతదేశంలో వంద సంవత్సరాలుగా ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తూ దేశంలో మతసామరస్యం కోసం లౌకిక రాజ్యం కోసం నిరంతరం పోరాడుతున్న ఏకైక పార్టీ సిపిఐ పార్టీ అన్నారు.మహాసభకు జాతీయ కార్యదర్శి డి.రాజా, మాజీ పార్లమెంట్ సభ్యులు, సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి,కె.నారాయణ పాల్గొనున్నట్లు ఆయన తెలిపారు. సమావేశానికి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యల్లావుల రాములు అధ్యక్షత వహించగా బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు, గుండు వెంకటేశ్వర్లు, దేవరం మల్లీశ్వరీ, పోకల వెంకటేశ్వర్లు, కందుల వెంకటేశ్వర్లు, ముళ్ల జానయ్య, యల్లావుల రమేష్ పాల్గొన్నారు.

### ఇంటింటికి గ్యాస్ పేరిట ప్రాణాలతో చెలగాటమాడుతున్న

# మెగా గ్యాస్ యాజమాన్యం

### భయాందోళనలో వాహనదారులు

### పట్టించుకోని అధికారులు

### బీజేవైఎం రాష్ట్ర నాయకులు పొట్ట నవీన్‌కుమార్



బీబీనగర్,మేజర్,న్యూస్ః ఇంటింటికి గ్యాస్ పేరిట బీబీనగర్ పట్టణ కేంద్రంలో రోడ్డుకు ఇరువైపులా పాదాచారులకు, వాహన దారులకు ఇబ్బందికరంగా భూమి లోపల ఉండాల్సిన మెగా గ్యాస్ పైపులు రోడ్డుపై ఉంచడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని మెగా గ్యాస్ యాజమాన్యపై చర్యలు తీసుకోవాలని బీజేవైఎం రాష్ట్ర నాయకులు పొట్ట నవీన్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇంటింటికి గ్యాస్ పేరిట గత రెండు నెలలుగా రోడ్డుకు ఇరువైపుల పైపులు పరిసి పాదాచారులకు,వాహనదారులకు అనేక ఇబ్బందులు కలిగిస్తున్నారని అన్నారు.ఎయిమ్స్ సర్విస్ రోడ్డు ఎప్పుడు రద్దీగా ఉంటుందని,రాత్రి సమయంలో సర్విస్ రోడ్డులో వీది దీపాలు లేక ఇబ్బందులు పడుతున్న ప్రజలకు మెగా గ్యాస్ పైపులతో మరో ముప్పు ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు.సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమని,ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతన్న మెగా గ్యాస్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రాబోయే రోజుల్లో పైపులైన్ గోతి తీసిన వెంటనే భూమిలో వేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.

# ఫ్యామిలీ బెనిఫిట్ పథకమును సద్వినియోగం చేసుకోవాలి



మోత్కూర్, మేజర్‌న్యూస్ : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయ కత్వంలో కేంద్ర ప్రభుత్వం నిధులతో ప్రవేశపెట్టిన పీఎం నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ పథకంను సద్వినియోగం చేసుకోవాలని బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ ఎడ్ల రాము కోరారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశం అన్నారు. కుటుంబ పెద్ద అనారోగ్యం, ప్రమాదం, సహజ, ఇతర కారణాల వల్ల మరణించినట్లయితే ఈ పథకం ద్వారా ఆ కుటుంబానికి రూ 20,000లు ఆర్థిక సహాయం కేంద్ర ప్రభుత్వం అందిస్తుంద న్నారు. ఈ పథకం నుండి ఇప్పటికే ఎంతోమంది లబ్ధి పొందా రని, అవగాహన లేక పోవడం వల్ల అందరికీ లబ్ధి చేకూరడం లేదని, పేద, మధ్యతరగతి ప్రజలం దరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అర్హత ఉన్నవారు తప్పక వినియోగిం చుకోవాలని కోరారు.ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ వివరాలు, 2 పాస్ ఫొటోలు, పేదరికంను నిరూపించే పత్రాలు తెల్ల రేషన్ కార్డ్ గాని ఆదాయ ధ్రువీకరణ పత్రం గాని అవసరం ఉంటుందన్నారు. ఈ పథకం ద్వారా ఇంటి పెద్ద మరణించినట్లయితే ఈ పత్రాలతో పాటు అదనంగా మరణ ధ్రువీకరణ పత్రమును జత చేసి లబ్ధి పొందవచ్చు అన్నారు.

# గ్రౌండ్ లెవెల్‌లో మిషన్ కాకతీయ సక్సెస్ కాలేదు

**– మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**– చెరువుల పునర్నిర్మాణంలో అందరూ భాగస్వామ్యం కావాలి**



మునుగోడు, మేజర్‌న్యూస్ : గ్రౌండ్ లెవెల్‌లో గత ప్రభుత్వం చేపట్టిన మిషన్ కాకతీయ సక్సెస్ కాలేదనీ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆక్షేపించారు. మంగళవారం ఉదయం మండలంలోని సోలిపురంలో సమస్యలు తెలుసుకోవడానికి మార్నింగ్ వాక్ చేశారు. ఈ సందర్భంగా కబ్జాలకు గురైన సోలిపురం చెరువును పరిశీలించారు. మునుగోడు నియోజకవర్గంలో వర్షపు నీటి పైన ఆధారపడి రైతాంగం వ్యవసాయం చేసుకుంటారని, వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలు పెంచుకోవడానికి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న చెరువులను అభివృద్ధి చేసుకోవలసి ఉందన్నారు. గత ప్రభుత్వం మిషన్ కాకతీయ పేరు మీద వేల కోట్ల రూపాయల ఖర్చు పెట్టినప్పటికీ కాంట్రాక్టర్లు తూతు మంత్రంగా పైపైనే పనులు చేసి వెలకోట రూపాయలు దండుకున్నారని విమర్శించారు. కబ్జాకు గురైన చెరువు భూములను సర్వే చేయించి హద్దులు నిర్ణయించాలని రెవెన్యూ అధికా రులను ఆదేశించారు. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా చెరువుల పునర్ని ర్మాణంలో అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. సోలిపురం వాగు పై నిర్మిస్తున్న బ్రిడ్జిని పరిశీలించినారు. ఆయన వెంట చండూరు ఆర్డీవో శ్రీదేవి, మునుగోడు ఇన్చార్జి తహసిల్దార్ నరేష్, ఇంచార్జ్ ఎంపీడీవో విజయభాస్కర్, పంచాయతీరాజ్ ఏఈ సతీష్ రెడ్డి, సర్వేయర్ నాగేశ్వరరావు,యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, తాజా మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు, నడింపల్లి యాదగిరి, పోలగొని ప్రకాష్, అనంత లింగస్వామి, నకిరికంటి యాదయ్య, తీర్పారి ఆంజనేయులు, మాదగోని రుషికేశ్ గౌడ్ తది తరులు ఉన్నారు.

# ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

**– బీఆర్ఎస్వీ మునుగోడు ప్రధాన కార్యదర్శి గుర్రాల సురేష్**



మునుగోడు, మేజర్‌న్యూస్ : అర్హత కలిగిన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళు , మంజూరు చేయాలనీ బిఆర్ ఎస్వి మునుగోడు ప్రధాన కార్యదర్శి గుర్రాల సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభు త్వంలో నిరుపేదలకు ఒక్క సంక్షేమ పథకం కూడా అందడంలేదనీ ఆరోపించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదా రుల ఎంపికలో అవకతవకలు జరుగుతిన్నాయని ఆక్షేపించారు. గూడు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి అందాల్సిన ప్రభుత్వ పథకం ఇందిరమ్మ ఇండ్లు అన్నారు. కానీ కొంత మంది స్థానిక నాయకులు మండల వ్యాప్తంగా పేద ప్రజలకు ఇందిర మ్మ ఇళ్ల పథకం అందకుండ అన్యాయం చేస్తూన్నారని వాపోయారు. తమకు సం బంధించిన వారికి కేటాయించి రాజకీయ ప్రయోజనాలు పొందాలనుకోవడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. గత ప్రభుత్వ హయంలో ప్రతి నిరుపేద కుటుం బానికి సంక్షేమ పథకాలు అందాయని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ఏ ప్రాతిపదికన చేశారో అధికారులు సమాధానం చెప్పాలని కోరారు. తక్షణమే ఉన్నతాధికారులు చొరవ తీసుకొని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ఆలయంలో రెండవ రోజు వైభవంగా పవిత్రోత్సవాలు





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువన గిరి జిల్లా యాద గిరిగుట్టలో కొలు వై ఉన్న యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో జరుగుతున్న పవి త్రోత్సవాలు రెండో రోజుకు చేరుకు న్నాయి. ఏడాది పాటు తెలిసీ తెలియక చేసిన తప్పొప్పులు తొల గిపోవడానికి ప్రతి ఏటా ఆలయంలో పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు. పవిత్రోత్సవాల్లో భాగంగా రెండో రోజైన మంగళవారం సాయంత్రం యాగశాలలో కలశ ఆవాహ నం, సుదర్శన హోమం, జితంతే హవనం చేశారు. పురోహితుల మంత్రోచ్చారణల మధ్య వేదపం డితుల, వేదపారాయణాల నడుమ సుదర్శన హోమాన్ని శాస్త్రోక్తంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రత్యేకముగా ఆలయ దివ్య విమాన గోపురమున సుదర్శ నమునకు ఆరాధనాది ఉపచారములు అందించి తీర్థంతో అభిషేకించి పవిత్ర మాల ధారణ గావించారు. అనంతరం నిత్య లఘు పూర్ణాహుతి నివేదన తీర్థ ప్రసా ద వితరణ చేసారు. నేడు ఉదయం మహా పూర్ణాహుతి చేసి, స్వామి వారికి అమ్మ వార్లకు, ఆళ్వారులకు, ఆచార్యులకందరికి పవిత్ర ధారణతో ఉత్సవం ముగుస్తుంది. మూడు రోజుల పాటు జరిగే పవిత్రోత్సవాలు నేటితో అర్చకులు ముగుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఎస్. వెంకట్రావు ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి, ఉప కార్యనిర్వహణాధికారి, సహాయ కార్యనిర్వాహణాధికా రులు, పర్యవేక్షకులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు పాల్గొని శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు.

# గ్రామీణ వికాసం బీజేపీతోనే సాధ్యం



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : హర్ గర్ బీజేపీ ప్రతి ఇంటికి బీజేపీ వికసిత గ్రామం కార్యక్రమాన్ని తుర్కపల్లి మండలం కేంద్రంలో 66,67 భుత్‌లలో బీజేపీ రాష్ట నాయ కులు రాష్ట కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్, బీజేపీ నాయకులు ఇంటింటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం నిధులతో గ్రామాల్లో చేసిన, చేస్తున్న అభివృద్ధి కార్యక్ర మాల కరపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగ పడాల శ్రీనివాస్, మాట్లాడుతు బీజేపీ కేంద్ర ప్రభుత్వం ప్రతి గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం నిధులతోనే ప్రధానమంత్రి ఆవాజ్ యోజన పథకం కింద 2 లక్షల 50 వేల రూపాయలతోనే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేస్తున్నారని అలాగే గ్రామాల్లో సీసీ రోడ్లు, మోరీలు, స్మశాన వటికలు, లైట్లు ప్రతి అభివృద్ధి పథకాలకు కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తుందని అలాగే రైతులకు సంవత్సరనికి ఆరు వేల రూపాయలు పీఎం కిసాన్ పథకం ద్వార ఇస్తుందన్నారు. రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పార్టీని ఆదరించి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ అధ్యక్షులు కొక్కొండ లక్ష్మీ నారాయణ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రమేష్ ఆకుల సైదులు జిల్లా కౌన్సిల్ మెంబర్ చంద్ పాషా, మండల నాయకులు శంకర్ నాయక్, మేకల పాండు ఆకుల భాస్కర్, భుత్ అధ్యక్షులు గుండెబోయిన మల్లేష్, కందుకూరి వేణు, ఎడవెల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# భవితా కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

చండూరు, మేజర్‌న్యూస్ : పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కలెక్టర్ ఇలా త్రిపాఠి కలిసి భవిత కేంద్రాన్ని ప్రారంభించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. అనంతరం వారు మాట్లాడుతూ మానసిక శారీరక ఎదుగుదల లేని విద్యార్థుల పట్ల అధికారులు పరిశుభ్రతతో కూడి ఆహారం అందించాలని అలాగే వారి ఎదుగుదలకు కావలసిన పౌష్టికాహారాన్ని అందించాలని మాట్లాడారు. అనంతరం మానసిక చిన్నారులకు బాగోగులు చదువు పై ఆరా తీశారు. అనంతరం చాక్లెట్లు పంపిణీ చేసి విద్యార్థుల తో మాట్లాడుతూ శ్రద్ధగా ముందు ముందు తరాల భవితకు బాటలు వేయాలని విద్యార్థులకు వారి భాషలో అర్థమయ్యే విధంగా తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో వందనపు శ్రీదేవి, ఎంఈఓ సుధాకర్ రెడ్డి, హెచ్ఎం కట్ట మమత, నాయకులు కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొరిమి ఓంకారం, పట్టణ అధ్యక్షులు అనంత శేఖర్ గౌడ్, మాజీ సర్పంచ్ కోడిగిర్ బాబు, డాక్టర్ కోడి శ్రీనివాసులు, దోటి వెంకటేష్ యాదవ్, ఐతరాజు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.





# తల్లిపాల వారోత్సవాలు



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : తల్లిపాల వారోత్సవాలలో భాగంగా మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోగల ఇస్లాంపుర సెక్టార్ నందు గల రెడ్డి కాలనీ, హౌస్మాన్ పేట అంగన్వాడి కేంద్రాలలో సిడిపిఓ మమతా ఆదేశాల మేరకు తల్లిపాల వారోత్సవాలు మంగళవారం నిర్వహించడం జరిగింది. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి సూపర్వైజర్ నాగమణి మాట్లాడుతూ పుట్టిన పిల్లలకు తల్లికి మొదటగా వచ్చే ముర్రుపాలను బిడ్డకు గంటలోపు పట్టించాలని ఆ యొక్క ముర్రుపాలలో కొలెస్ట్రాల్ ఉంటుందని ఆ యొక్క పాలు త్రాగించడం వలన ఆ యొక్క బిడ్డకు రోగనిరోధక శక్తి మెరుగుపడుతుందని ఆ యొక్క పాలు మొదటి టీకా తో సమానం అని అలాగే బిడ్డకు ఆరు నెలలు వచ్చేంతవరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని ఎటువంటి ద్రవ పదార్థాలు ఇవ్వకూడదన్నారు. ఆరునెల నిండిన తర్వాత బిడ్డకు తల్లిపాలు కొనసాగిస్తూ అనుబంధ ఆహారం మొదలు పెట్టాలని వివరించారు తదుపరి గర్భిణి స్త్రీ గృహలను సందర్శించి గర్భిణీ తీసుకుని జాగ్రత్తలు తీసుకునే ఆహారపు పదార్థాలు గురించి తెలియజేస్తూ పుట్టిన బిడ్డకు పాలు ఎలా పట్టాలి ఎప్పుడు ఎప్పుడు పట్టాలి అనే విషయాలని క్లుప్తంగా వివరించడం జరిగింది. ఆపై 6నెలల పాపకు అన్నప్రాసనను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ సంధ్య రమాదేవి, పిల్లలు తల్లులు గర్భిణీ స్త్రీలు బాలింతలు పాల్గొన్నారు.

**తుర్కపల్లి :** ములకలపల్లి గ్రామంలో తల్లిపాలు బిడ్డకు, ఎంతో శ్రేష్ఠికరం మనీ



అంగన్వాడీ టీచర్ తునికి సులోచన అన్నారు. మంగళవారం ములకలపల్లి అంగన్వాడి సెంటర్‌లోని తల్లిపాల వారోత్సవాలు. నిర్వహించారు. వారోత్సవాలలో భాగంగా అన్ని వీధులలో ర్యాలీ నిర్వహించి. తల్లిపాల ప్రాముఖ్యత, ముర్రుపాల విశిష్టత గురించి ఆమె గర్భిణీల, బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా కోట మాధవి, తునికి భబిత, జి.భాగ్యలక్ష్మి, జి.అనూష, ఎం.భాగ్య, జి మహేశ్వరి గ్రామస్తులు పాల్గొన్నారు.

**మునుగోడు :** బిడ్డ పుట్టిన గంటలోపు తల్లిపాలు పట్టించాలని గూడాపూర్



అంగన్వాడి టీచర్ రమాదేవి బాలింతలకు సూచించారు. మంగళవారం మండలంలోని గూడాపూర్ గ్రామంలో తల్లిపాల వాత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొదట వచ్చే పాలు బిడ్డకు అమృతం లాంటివి తెలిపారు. బిడ్డకు తల్లిపాలు దేవుడు ఇచ్చిన వరం లాంటివన్నారు. తల్లిపాలలో వ్యాధి నిరోధక శక్తి ఉంటుందన్నారు. పుట్టిన బిడ్డకు ఆరునెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే తాగించాలనీ కోరారు. ఈ కార్యక్రమం అంగన్‌వాడి టీచర్స్ గ్రామపెద్దలు, గర్భిణి స్త్రీలు బాలింతలు పాల్గోన్నారు.

# బిజెపితోనే గ్రామీణ వికాసం సాధ్యం

బొమ్మలరామారం, మేజర్‌న్యూస్ : మండలంలోని మర్యాల గ్రామంలో బిజెపి బూత్ నెంబర్ 34,35లో బిజెపి గ్రామశాఖ ఆధ్వర్యంలో గ్రామీణ వికాసం బిజెపితోనే సాధ్యం అనే కరపత్రాన్ని ఆవిష్కరించి గడపగడపకు తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ గ్రామాలు సంపూర్ణంగా అభివృద్ధి పరుస్తున్నది నరేంద్రమోడీ ప్రభుత్వమే అన్నారు. ఈ కార్యక్రమంలో



నాయకులు సీనియర్ నాయకులు చీర గణేష్, ముద్ధం శశిధర్‌రెడ్డి,ముత్యాల సురేందర్‌రెడ్డి, ర్యాకల వెంకటేష్, మేకల వెంకటేష్, ఆలేరు నియోజకవర్గ బిజెపి సోషల్‌మీడియా కన్వీనర్ పాములపర్తి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

### గ్రామీణ ప్రాంతాల్లో

# నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యం

### – మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

### – కొరటికల్‌లో నూతన సబ్‌స్టేషన్ ప్రారంభించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



మునుగోడు, మేజర్‌న్యూస్ : గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యం అని మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంలు అన్నారు. మంగళవారం మండలంలోని కొరటికల్ గ్రామంలో రూ.2.20 కోట్లతో నూతనంగా నిర్మించిన 33/11 కె.వి.విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన విద్యుత్ సరఫరా కోసం సబ్‌స్టేషన్ తో తీరాయన్నారు. దీని ద్వారా లో-వోల్టేజ్ సమస్యలు తగ్గి, క్షేత్రస్థాయిలో రైతులకు మరియు గృహ వినియోగదారులకు ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ అందుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, చండూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోటి నారాయణ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు భీమనపల్లీ సైదులు, సర్పంచులు ఫోరం మాజీ మండల అధ్యక్షుడు మిర్యాల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మందుల బీరప్ప, మునుగోడు పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు, ఘట్టుప్పల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రావుల రమేష్,విద్యుత్ శాఖ ఏడిఈ శ్రవణ్ కుమార్, మండల విద్యుత్ అధికారి సురేష్, తాజా మాజీ సర్పంచ్‌లు, జాల వెంకన్న, సురిగి చలపతి, ఈదులకంటి కైలాస్ తీర్పారి వెంకటేశ్వర్లు, గ్రామ శాఖ అధ్యక్షుడు దండు లింగ స్వామీ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు నూతన రేషన్‌కార్డుల పంపిణీ

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః మండల పరిధిలోని పెంచికల్‌దిన్నె గ్రామంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్నవెంకటరెడ్డి సహకారంతో గ్రామపంచాయతీ కార్యాలయం నందు కాంగ్రె స్ పార్టీ నాయకులు లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను మంగళవారం



అందచేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వల్లంశెట్ల లచ్చయ్య,మండల నాయకులు కొంజేటి జ్యోతిబాబు,వీరమాచనేని కృష్ణయ్య,భార్గవ్ సైదులు,నాగరాజు,వల్లంశెట్ల కృష్ణయ్య, కోడి భిక్షం, కందుల వెంకటేశ్వర్లు, కోడి సైదులు,శ్రీనివాస్,నరేష్ పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### - మర్రిగూడ 30 పడకల ఆసుపత్రి 50 పడకలుగా అప్‌గ్రేడ్

### - డయాలసిస్ పేషెంట్లకు భోజన సదుపాయం కల్పించాలి

### - నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





మర్రిగూడ, మేజర్‌న్యూస్ : 30 పడకల ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్య సిబ్బంది మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. మంగళవారం ఆమె 30 పడకల ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించి వైద్య సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. రిజిస్టర్‌తో పాటు ఆసుపత్రి రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. ఓపి, ఐపి రిజిస్టర్‌లను, ఏఎన్‌సి రిజిస్టర్‌లు తనిఖీ చేశారు. ఎక్స్ రే ప్లాంట్ పనితీరును అడిగి తెలుసుకున్నారు. కాగా ఎక్రే ప్లాంట్ యూనిట్ ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ నిధులనుండి నిధులు మంజూరు చేసిన విషయం తెలిసిందే. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం మర్రిగూడ 30 పడకల ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేసిందని పేర్కొన్నారు. అలాగే డయాలసిస్ రోగులకు సైతం రేపటినుండి భోజనం వసతి ఏర్పాటు చేయాలని దానికి సరిపడా నిధులను తాను ఏర్పాటు చేస్తానని పేర్కొన్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ఇన్ పేషెంట్లు, అవుట్ పేషెంట్ల సంఖ్యను పెంచాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. అలాగే ప్రభుత్వ వైద్యశాలల్లో సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచాలని చెప్పారు. ఆసుపత్రిలో సర్జరీలు జరగకపోవడంపై ఉన్నతాధికారులకు హెచ్‌ఆర్ రిపోర్టును తాను అందజేసినట్లు ఆమె సూచించారు. సమీక్షా సమావేశంలో జిల్లా అధికారి మాతృ ఆసుపత్రి సూపరింటెండెంట్ శంకర్ నాయక్, ఆర్డిఓ శ్రీదేవి తాసిల్దార్ జక్కర్తి శ్రీనివాస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్: ఆస్పత్రి సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్

***కస్తూరిబా గాంధీ బాలిక పాఠశాలలో జిల్లా కలెక్టర్ విద్యా బోధన***

నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మండల కేంద్రంలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలిక పాఠశాలలో విద్యార్థులకు విద్యాబోధన చేశారు. అనంతరం విద్యాలయాన్ని సందర్శించి పాఠశాల పారిశుద్ధ్యం, విద్య, భోజనం, వసతి సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని, అంతే కాకుండా నాణ్యమైన భోజనంతో పాటు, గునాత్మక విద్యను అందించాలని ఆదేశించారు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా ఆస్పత్రుల సమన్వయ అధికారి డాక్టర్ మాతృనాయక్, తహసిల్దార్, ఇతర అధికారులు ,ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్లు తదితరులు ఉన్నారు.

# ప్రజల కోసం మళ్ళీ పదవీ త్యాగానికి రెడి

## పదవులు కాదు మునుగోడు ప్రజలే ముఖ్యం

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



సంస్థాన్‌నారాయణపురం, మేజర్‌న్యూస్ : ప్రజల కోసం మళ్ళీ పదవీ త్యాగానికి సిద్ధం అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం నారాయణపురం మండలంలోని లచ్చమ్మగూడెం, చిమిర్యాల, గ్రామలలో 33-11 కేవి సబ్ స్టేషన్‌ను ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంలో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మునుగోడు ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో మరో 19 సబ్ స్టేషన్లు ఏర్పాటు ప్రతిపాదనలు సిద్దం చేసినట్లు తెలిపారు. సబ్‌స్టేషన్ ప్రారంభంతో లో-వోల్టేజ్ సమస్యకు పరిష్కారం లభించిందన్నారు. నియోజకవర్గంలో 132 కేవీ సబ్ స్టేషన్‌లు మరో రెండు ఏర్పాటు చేయడంతో పూర్తిగా విద్యుత్ సమస్య పరిష్కారం లభిస్తుందని అన్నారు. గత ప్రభుత్వంలో నియోజకవర్గం మొత్తం సమస్యలకు నిలయంగా మారిందని తాను ఎమ్మెల్యే అయినాక సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని అన్నారు. ఎల్‌బినగర్ నుండి పోటీ చేస్తే నాకు మంత్రి పదవి వచ్చేదని కానీ మునుగోడు ప్రజల కోసమే పనిచేస్తానని, పదవి కోసం పైరవీలు చేసేవాడిని కదన్నారు. నాకు మంత్రి పదవి వస్తే ప్రజలకే ఉపయోగం అని, నాకు మంత్రి పదవి ఇస్తానని హామీ ఇచ్చారని అన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్నారు. నాకంటే జూనియర్‌లకు పదవులు ఇచ్చి నన్ను దూరం పెట్టారు. బిఆర్ఎస్ హయంలో చేసి ప్రభుత్వాన్ని మునుగోడు ప్రజల కాళ్ల వద్దకు తీసుకొచ్చానని గుర్తు చేశారు. నల్గొండ జిల్లాలో మునుగోడు చాలా వెనుకబడి ఉందని, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకొనిరావలసని బాధ్యత తనపైనా, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పైనా ఉందన్నారు. మా ఇద్దరి పార్టీలు వేరైనా అభివృద్ధి మాత్రమే తమ ప్రధాన ఏజెండా అని ఆయన పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క ఇల్లు రాలేదని కాంగ్రెస్ ప్రభుత్వంలో 3500 ఇండ్లు ప్రారంభించాం అన్నారు. కేసిఆర్ అప్పులు మిగిలిస్తే రాష్ట్రాన్ని చక్క దిద్దుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, చౌటుప్పల్ ఆర్డివో శేఖర్ రెడ్డి, ఎలక్ట్రిసిటీ ఎడి పద్మ, ఏఈ దివ్య, తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో ప్రమోద్ కుమార్, ఎంపీఓ నర్సింహ్మారావు, సిఐ రాములు, స్థానిక ఎస్సై జగన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పిచ్చి మొక్కలు తొలగింపు

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : పెన్‌పహాడ్ మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను మండల వైద్యాధికారి ధరావత్ రాజేష్ నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం ఆశ డే సందర్భంగా పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య కేంద్రం సిబ్బంది, హెచ్ఇఓలు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది అందరూ కలిసి ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి ఉపాధి హామీ పథకం ద్వారా పచ్చటి మొక్కలను నాటనున్నారని డాక్టర్ రాజేష్ తెలిపారు.



# గుద్దేటి లచ్చయ్య మరణం సిపిఎం పార్టీకి తీరని లోటు

## సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి



చివ్వెంల, మేజర్‌న్యూస్ : సిపిఎం సీనియర్ నాయకులు గుద్దేటి లచ్చయ్య (81) మరణం బాధాకరమని ఆయన మృతి సిపిఎం పార్టీకి తీరని లోటు అని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బండమీది చందుపట్ల గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు గుద్దేటి లచ్చయ్య మృతదేహాన్ని సందర్శించి ఆయనకు ఎర్ర జెండా కప్పి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ నుండి చనిపోయేంతవరకు కమ్యూనిస్టుపార్టీలో పని చేశారని అన్నారు. గ్రామంలో జరిగిన అనేక ఘర్షణలను తట్టుకొని పార్టీ వైపు ప్రజల వైపు నిలబడ్డాడని అన్నారు. గ్రామంలో శత్రువుల దాడులను తిప్పి కొట్టి సిపిఎం పార్టీని నిలబెట్టడంలో గుద్దేటి లచ్చయ్య చేసిన కృషి మరవలేనిది అన్నారు. కమ్యూనిస్టు పార్టీలో చీలికలు వచ్చినప్పటికీ వాటిని తట్టుకుంటూ తుదకంటూ సిపిఎం పార్టీలో కొనసాగారని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. పార్టీ పట్ల అచ్చంచలమైన విశ్వాసం కలిగి ఉన్నాడని ఎన్ని కష్టాలు వచ్చినా కడదాకా పార్టీ కోసం ప్రజల కోసం పని చేశారని అన్నారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న, సిపిఎం మండల కార్యదర్శి ఇట్టమల్ల స్టాలిన్, సిపిఎం సీనియర్ నాయకులు పారేపల్లి వెంకయ్య, కలగాని సోమయ్య, పార్టీ మండల కమిటీ సభ్యులు పల్లేటి వెంకన్న, బచ్చల కూర రామ్ చరణ్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు బచ్చలకూర రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళ వారం యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని యాదగిరిపల్లిలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను కలెక్టర్ పరిశీలించారు. మున్సిపాలిటీలో మొత్తం ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయని, ఇంకా ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయ అని తెలుసుకున్నారు. ఇంకా నిర్మాణాలు ప్రారంభించకుండా ఎన్ని ఉన్నాయని, అవి ప్రారంభించకపోవడానికి గల కారణాలు ఏంటి అని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్లాబ్ దశ పనులు జరుగుతున్న గుంటిపల్లి రేణుక ఇంటిని పరిశీలించారు. ఇంటిని ఎన్ని స్క్వేర్ ఫీట్స్‌లో నిర్మాణం చేపట్టడం జరిగిందని అని అడిగారు, మేస్త్రీ లకి స్క్వేర్ ఫీట్‌కి 300 రూపాయలక కంటే ఎక్కువ ఇవ్వొద్దు అని కలెక్టర్ చెప్పటం జరిగింది. ఇటుక, సిమెంట్, స్టీల్ ఎక్కడ నుండి ఎంత ధరకు తెచ్చుకుంటున్నారు అని తెలుసుకున్నారు. ఇప్పటి వరకు నిర్మాణం జరిగినంత వరకు మీ అకౌంట్‌లలో డబ్బులు జమ అయ్యాయా అని అడగడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ఆంజనేయ స్వామికి ఆకు పూజ



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి సన్నిధిలో మంగవారం క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామి వారికి శాస్త్రోక్తంగా నాగవల్లి దళార్చనలు కొనసాగాయి. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి నిత్యారాధనలు జరిగాయి. విష్ణు పుష్కరిణి చెంత గల ఆంజనేయ స్వామికి అర్చక బృందం, మాన్య సూక్త పటణాలతో అభిషేకం నిర్వంహించారు. సింధూరం వివిధ రకాల పూల మాలలతో, వెయ్యి ఒకటి తమలపాకులతో స్వామిని అలంకరించి సహస్ర నామ పటణాలతో నాగవల్లి దలార్చన నిర్వహించారు. ప్రధాన ఆలయంలో స్వయంభూలను కవచం మూర్తులను పూజించిన అర్చకులు మండపంలో ఉత్సవమూర్తులకు అభిషేకించి అర్పించారు. ప్రధానాలయంలో, పాతగుట్టలో ఆంజనేయ స్వామికి ఆకు పూజ నిర్వహించారు. ఈ ఆకు పూజలో భక్తులు, స్థానికులు పాల్గొన్నారు. మంగళవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 15,82,026.

# కిచెన్ గార్డెన్ ప్రారంభోత్సవం




పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని అనాజిపురం ఆదర్శ పాఠశాలో ఓ ప్రత్యేక విద్యా కార్యక్రమంగా కిచెన్ గార్డెన్ మంగళవారం ప్రారంభించినారు. ఈ సందర్భంగా గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రానికి చెందిన శాస్త్రవేత్తలు డి.ఆదర్శ్ (సైంటిస్ట్, ప్లాంట్ ప్రొటెక్షన్), ఎం.సుగంది (సైంటిస్ట్, హోమ్ సైన్స్) పాఠశాల సందర్శించి విద్యార్థులకు పౌష్టికాహారం, ఇంటి తోట పెంపకం, ధాని ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. వారు పాలకూర, తోటకూర, గోంగూర, టమాట, సొరకాయ విత్తనాలతో పాటు మిరప, వంకాయ, టమాట మొక్కలను పాఠశాల విద్యార్థులకు అందజేశారు. కిచెన్ గార్డెన్ కోసం కేటాయించిన స్థలాన్ని 5X5 గజాల పరిమాణంలో అనేక బ్లాకులుగా విభజించి, ఒక్కొక్క బ్లాకును ఒక తరగతికి కేటాయించారు. ప్రతి తరగతి తమ బ్లాక్‌లోని మొక్కల పర్యవేక్షణ, నీటి సరఫరా, సంరక్షణకు బాధ్యత వహించనుంది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కోడి లింగయ్య మాట్లాడుతూ "ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు కూరగాయల పెంపకం, మొక్కల సంరక్షణ, అధునాతన వ్యవసాయ పద్ధతుల పై ప్రాక్టికల్ అవగాహన పొందుతారు. ఇది వారి విజ్ఞానాన్ని పెంపొందించడమే కాకుండా ప్రకృతితో అనుబంధాన్ని పెంచుతుంది," అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జి.సోమయ్య, యూత్ అండ్ ఎకోక్లబ్ ఇన్‌ఛార్జ్ యం.లక్ష్మీనారాయణ, ఎకోక్లబ్ సభ్యులు, విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. ప్రకృతి ప్రేమ, ఆహార భద్రత, ఆరోగ్యవంతమైన జీవితాన్ని లక్ష్యంగా పెట్టుకున్న ఈ కార్యక్రమం విద్యార్థులకు శాశ్వత స్ఫూర్తిగా నిలిచే అవకాశం కల్పించారు.

# సేంద్రీయ వ్యవసాయం ప్రాముఖ్యత పై అవగాహన

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ః మండలంలోని పెంచికల్ దిన్నె గ్రామంలో విత్తనశుద్ధి, జీవవిత్తన ఎరువులు, వరి పొలంలో నీమ్ ఆయిల్ ఉపయోగాల గురించి మంగళ వారం సమావేశం నిర్వహించడం జరిగింది. గడ్డిపల్లి కెవికె విద్యార్థులు,ఏఈవో సంద్యా రైతులకు సేంద్రీయ వ్యవసాయం చేయడం వలన కలిగే లాభాలపై వివరించారు.

